చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# మానవతామూర్తికి కన్నీటి వీడ్కోలు

- తమ్ముడి పాడె మోసిన సీఎం చంద్రబాబు
- కొమ్ము కాసిన లోకేష్
- ఉద్వేగభరితంగా డప్పుకొట్టిన కృష్ణ మాదిగ
- గుండెను పిండేసిన సన్నివేశాలు
- నివాళులర్పించిన మహారాష్ట్ర గవర్నర్

2



- కడసారి చూపునకు భారీగా తరలివచ్చిన బంధువులు, ఆప్తులు, ప్రముఖులు, నేతలు
- విషాదచ్ఛాయలతో సీఎం చుట్టూ గంభీరంగా మారిన వాతావరణం
- తల్లిదండ్రుల సమాధుల వద్దే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంతిమ సంస్కారాలు





## రామ్మూర్తి నాయుడి మృతితో మంచి నాయకుడిని కోల్పోయాం

- హర్యానా గవర్నర్ దత్తాత్రేయ సంతాపం

5



## రామ్మూర్తి నాయుడు మృతి తీరని లోటు

- మంత్రి సుభాష్





## సమర్థ నేతను కోల్పోయాం

- రామ్మూర్తినాయుడికి మంత్రి నారాయణ, నేతల ఘన నివాళి

- వివరాలు 5లో..



నారావారి పల్లెలో రామ్మూర్తి నాయుడి పార్థివ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

## జగన్ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం

- మంత్రి నిమ్మల ధ్వజం
- పలువురు సర్పంచ్‌లు టీడీపీలో చేరిక



పాలకొల్లు (చైతన్యరథం): జగన్ హయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సర్పంచులు భిక్షమెత్తేలా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పంచాయతీల ఆర్థిక పరిపుష్టి పెంచిందని., సర్పంచులు గౌరవంగా తలెత్తుకునేలా చేసిందని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పలువురు సర్పంచులు ఆదివారం వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం పంచాయతీల నిధులు పక్కదారి పట్టించిందని ఆరోపించారు. సంక్రాంతి నాటికి అన్ని గ్రామాల్లో రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని నిమ్మల రామానాయుడు తెలిపారు.

## రైతు 'హాయ్' అంటే చాలు..

చకచకా ధాన్యం కొనుగోలు

- వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు
- 73373-59375 నెంబర్‌తో సేవలు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల

5





## నాన్నా.. మీరో ఫైటర్

- యోధుడిలా బతకడం నేర్పించారు
- మా కోసం ఎన్నో త్యాగాలు చేశారు

### నారా రోహిత్ భావోద్వేగం

అమరావతి (చైతన్యరథం): అనారోగ్యంతో కన్నుమూసిన తన తండ్రి రామ్మూర్తినాయుడు గురించి ఆయన కుమారుడు, సినీ హీరో నారా రోహిత్ ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్టు పెట్టారు. 'మీరు ఒక ఫైటర్ నాన్నా. ప్రేమించడం, యోధుడిలా బతకడాన్ని మీరు నాకు నేర్పించారు. మీ వల్లే నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నా. ప్రజలను ప్రేమించడం, మంచి కోసం పోరాడటం మీరు నేర్పించారు. మీ జీవితంలో ఎన్నో కష్టాలున్నప్పటికీ... మాకు మంచి జీవితాన్ని ఇచ్చారు. మా కోసం ఎన్నో త్యాగాలు చేశారు. నాన్నా... జీవితాంతం మరిచిపోలేని మీ జ్ఞాపకాలు నాకు ఎన్నో ఉన్నాయి. ఇంతకంటే ఏం చెప్పాలో నాకు తెలియడం లేదు. బై నాన్నా' అంటూ ట్వీట్ చేశారు.

చైతన్యరథం



# మానవతామూర్తికి కన్నీటి వీడ్కోలు

- తమ్ముడి పాడె మోసిన సీఎం చంద్రబాబు
- కొమ్ము కాసిన లోకేష్
- ఉద్వేగభరితంగా డప్పుకొట్టిన మంద కృష్ణ మాదిగ
- గుండెను పిండేసిన సన్నివేశాలు
- నివాళులర్పించిన మహారాష్ట్ర గవర్నర్
- కడసారి చూపునకు భారీగా తరలివచ్చిన బంధువులు, ఆప్తులు, ప్రముఖులు, నేతలు
- విషాదచ్ఛాయలతో సీఎం చుట్టూ గంభీరంగా మారిన వాతావరణం
- తల్లిదండ్రుల సమాధుల వద్దే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంతిమ సంస్కారాలు

చంద్రగిరి/ నారావారిపల్లి (చైతన్యరథం) : రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ ఆయనా ఓ తమ్ముడికి అన్నే. తమ్ముడిపై ఆయనకు అంతులేని అనురాగం, అభిమానం. తమ్ముడిపై తనకున్న వాత్సల్యంతో ఆపుకోలేని ఆవేదన చంద్రబాబులో ఉద్వేగభరితంగా పెల్లుబికింది. తమ్ముడి పార్థివ దేహాన్ని చూసినపుడు కళ్ల నుండి జాలువారుతున్న కన్నీటి ధారను కనురెప్పల చాటునే కట్టేసి, గాంభీర్యవదనంతో తమ్ముడి అంత్యక్రియలను జరిపించారు. నారావారి పల్లెలో అడుగు పెట్టినప్పటి నుండి గంభీరంగా కనిపించిన సీఎం చంద్రబాబు.. విషాద వదనంతోనే ఆద్యంతం అన్నీ తానై నడిపించారు. తమ్ముడి పాడె మోస్తున్నపుడు పదేపదే కళ్ళు తుడుచుకోవడం చూసి అక్కడున్న ఆత్మీయులు, అభిమానులు, అనుచరులు కన్నీటి పర్యంతమయ్యారు. మరో కొమ్ముకాసిన మంత్రి నారా లోకేష్‌దీ అదే పరిస్థితి. ఓ పక్క తండ్రిని కోల్పోయి విలపిస్తున్న సోదరులు రోహిత్, గిరీష్‌లను ఓదార్చుతూ తాను కూడా తండ్రితో కలిసి పాడె మోసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి లోకేష్ తనయుడు దేవాంష్ బిత్తర చూపులతో మౌనంగా కదలాడడం పలువురిని కలిచి వేసింది.



నారావారిపల్లె విషాదమమయిన వేళ సీఎం చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు ఆదివారం విషాదపూరిత వాతావరణంలో జరిగాయి. రామ్మూర్తి నాయుడికి ఆదివారం ప్రభుత్వ లాంఛనాల నడుమ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తినాయుడు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్ర పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పార్థీవదేహాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుండి రేణిగుంటకు తీసుకొచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు తరలించారు. అభిమానులు, ఆప్తులు, బంధుమిత్రులు, నేతలు, ప్రజల సందర్శనార్థం నారావారిపల్లెలోని సీఎం చంద్రబాబు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. సోదరుడి కడసారి చూపులో చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు రామ్మూర్తి నాయుడుకి నివాళులర్పించారు. చంద్రబాబు, లోకేష్, రామ్మూర్తి సతీమణి ఇందిర, కుమారులు రోహిత్, గిరీష్‌లను ఓదార్చారు. పరామర్శించి మనోనిబ్బరం కలిగించే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ జనసందోహం మధ్య రామ్మూర్తి నాయుడి అంతిమయాత్ర కొనసాగింది. రామ్మూర్తి నాయుడిని కడసారి చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూరనాయుడు అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలోనే ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి దహన సంస్కారాలు జరిపించారు. రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీ హీరో నారా రోహిత్ తన తండ్రి చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

నారావారి పల్లెలో తన బాబాయి రామ్మూర్తి నాయుడు అంత్యక్రియల్లో పాల్గొనటానికి మంత్రి నారా లోకేష్, ఆదివారం ఉదయం 7.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే ప్రముఖులంతా అక్కడికి వచ్చారు. కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు , ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రితో పాటు విమానాశ్రయానికి చేరుకున్నారు. రామ్మూర్తి నాయుడు పార్థివ దేహం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తర్వాత వారి కుటుంబ సభ్యులు, మంత్రి లోకేష్‌తో కలిసి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన తరలించారు.

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, సినీనటులు మోహన్‌బాబు, మంచు విష్ణు, రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మహారాష్ట్ర గవర్నర్ సి.రాధాకృష్ణన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళులు అర్పించారు. రామ్మూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మంచి మిత్రున్ని కోల్పోయా: రాజేంద్రప్రసాద్**

నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడుకు సినీ నటులు రాజేంద్రప్రసాద్ నివాళులు అర్పించారు. "మంచి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధగా ఉంది. ఉన్నతమైన భావాలు కలిగిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు. ఎప్పటినుంచో మంచి స్నేహితులం. ఆదర్శ రాజకీయ నాయకుడు. మంచి మనసు కలిగిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు. ఆయన లేని లోటు కుటుంబానికే కాదు ప్రజలందరికీ తీరని లోటు" అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

**రాజకీయ నేపథ్యం**

తొలినాళ్లలో అన్న చంద్రబాబు వెన్నంటి నడుస్తూ రాజకీయంగా తోడునీడగా నిలిచిన రామ్మూర్తినాయుడు 1992లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1994 ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే టికెట్ పొంది కాంగ్రెస్ అభ్యర్థి గల్లా అరుణకుమారిపై 16వేలకు పైగా మెజారిటీతో గెలిచారు. 1999లో వర్గ రాజకీయాలతో ముఖ్య నేతలు సహాయ నిరాకరణ చేయడంతో ఓటమి పాలయ్యారు.







# ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## ఉద్యోగులు - కార్మిక సంక్షేమంలో మేటి - మన చంద్రన్న

1. 2015-16 లో రాష్ట్ర బడ్జెట్ రూ. 1,11,824 కోట్లు
2. 16 వేల కోట్లు లోటు బడ్జెట్
3. అయినా ఉద్యోగులు పెన్షనర్లకు 43% ఫిట్మెంట్ ఇచ్చారు
4. ఒక కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా ఇచ్చారు
5. ఉచిత ఇసుక విధానంతో 45 లక్షల భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పించారు.
6. ఆటోలకు త్రైమాసిక పన్ను రద్దు చేశారు
7. విశాఖలో స్టీల్ ఫ్యాక్టరీని కాపాడారు
8. 1.6 లక్షల అంగన్వాడి, 40,000 మంది ఆశా వర్కర్లకు తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు పెంచారు
9. ఆర్టీసీ సిబ్బందికి 43 శాతం పిఆర్సి ఇచ్చారు.
10. విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇచ్చారు.
11. అవుట్ సోర్సింగ్ విద్యుత్ కార్మికులకు యూ డి ఏ ఇచ్చిన ఘనత చంద్రన్నదే
12. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, పంచాయితీ కార్మికులు, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది, వీఆర్ఏలకు మంచి వేతనాలు అందించారు మన చంద్రన్న





చైతన్యరథం



# విషాదచ్ఛాయలు.. విషణ్ణవదనాలు!

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సొంతూరు నారావారిపల్లె.. ఆదివారం ఆద్యంతం విషాదచ్ఛాయల్లో కనిపించింది. ముఖ్యమంత్రి సోదరుడు రామ్మూర్తి నాయుడి పార్థివ దేహం హైదారాబాద్ నుండి నారావారిపల్లెకు చేరడం.. అదే వేళ సీఎం చంద్రబాబు విచారవదనంతో పల్లెకు చేరి సోదరుడి అంతిమ సంస్కారాలను అన్నీ తానై నడిపించడం... ప్రముఖులంతా ఆయన వెంటే ఉండడంతో పల్లె జనం మొత్తం నారా వారి కుటుంబాలకు బాసటగా రామ్మూర్తి నాయుడి అంతిమయాత్రలో పాల్గొన్నారు.





















# రైతు 'హాయ్' అంటే చాలు..

## చకచకా ధాన్యం కొనుగోలు

- వాట్సాప్ యాప్ ధాన్యం కొనుగోళ్లు
- 73373-59375 నెంబర్‌తో సేవలు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. 73373-59375 నెంబర్‌ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు.

ఇందుకు సంబంధించిన వివరాలను నాదెండ్ల మనోహర్ ఆదివారం తెలియచేశారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతు పేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తేదీకి సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకోవచ్చు. కేవలం ఒక క్లిక్ తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి మనోహర్ తెలిపారు.



ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్

సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ చేస్తోందని మంత్రి మనోహర్ వివరించారు. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు విధానం సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని మంత్రి మనోహర్ పేర్కొన్నారు.

# రామ్మూర్తి నాయుడి మృతితో మంచి నాయకుడిని కోల్పోయాం

- హర్యానా గవర్నర్ దత్తాత్రేయ సంతాపం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. రామ్మూర్తి నాయుడు మరణ వార్త తనకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, శాసనస భ్యునిగా తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలనకు, చిత్తూరు జిల్లాకు రామ్మూర్తి నాయుడు ఎనలేని సేవలందించారని, యువ నాయకునిగా కష్టపడి పనిచేశారని దత్తాత్రేయ కొనియాడారు. 2002 సంవత్సరంలో తాను కేంద్రమంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పుడు తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం రామ్మూర్తి నాయుడు తనతోపాటు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పర్యటించారని, తరువాత కూడా వారు అనేకసార్లు కలిసారని దత్తాత్రేయ పేర్కొన్నారు. రామ్మూర్తి నాయుడి ఆత్మీయత, ప్రేమ, వినయ, విధేయతలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయంటూ ఆయనతో తనకున్న సాన్నిహిత్యాన్ని బండారు దత్తాత్రేయ గుర్తు చేసుకున్నారు. రాయలసీమ నుంచి ఒక మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని, ఆయన మరణంతో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు తీరని లోటు అని దత్తాత్రేయ అభివర్ణించారు. రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, అలాగే ఈ కష్టకాలంలో బాధను తట్టుకోవడానికి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు దత్తాత్రేయ తెలియజేసారు.

# సమర్థ నేతను కోల్పోయాం

- రామ్మూర్తినాయుడికి మంత్రి నారాయణ, నేతల ఘన నివాళి



నెల్లూరు (చైతన్యరథం): చంద్రగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నారా రామ్మూర్తి నాయుడు ఎనలేని సేవలందించారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ కొనియాడారు. నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడికి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి నారాయణతోపాటు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు రామ్మూర్తి నాయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రామ్మూర్తినాయుడు 1994 లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. చంద్రబాబునాయుడికి అన్నివిధాలా చేదోడు వాదోడుగా ఉంటూ.. చంద్రగిరి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆయనకు ఇద్దరు పిల్లలని.. వారిలో నారా రోహిత్ చిత్రసీమలో హీరోగా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి టీడీపీకి తీరని లోటని తన ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

అజీజ్, కోటంరెడ్డి మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు గతంలో చంద్రబాబునాయుడికి ఎంతో అండగా ఉండేవారన్నారు. ఆయన మృతి చంద్రబాబు కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. రూప్‌కుమార్ మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు విద్యార్థి దశ నుంచి చంద్రబాబునాయుడికి అండగా ఉన్నారని తెలిపారు. భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేతలు తాళ్లపాక అనురాధ, ముప్పాళ్ల విజేత, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ: మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ నేతలకు రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. నెల్లూరులోని గోమతి నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆదివారం సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందువల్లనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసి, కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా సభ్య త్వం నమోదు కార్యక్రమంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.. సభ్యత్వ నమోదును ప్రాధాన్యతాంశంగా తీసుకుని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని మంత్రి నారాయణ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్మూర్తి నాయుడు మృతి తీరని లోటు

- సంతాప సభలో మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి విచారకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి ఘన నివాళులు అర్పిస్తూ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి సుభాష్ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనతంరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు రామ్మూర్తి నాయుడు మరణం తీరని లోటన్నారు. నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి విశేష సేవలు అందించారన్నారు. శాసనసభ్యుడిగా, పారిశ్రామిక వేత్తగా, మంచి మనసున్న మనిషిగా ప్రజలకు సేవ చేశారని, ఆయన విశిష్టమైన సేవలు, నిరాడంబరత మరవలేనివని మంత్రి సుభాష్ కొనియాడారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ విషాదాన్ని అధిగమించేందుకు రామ్మూర్తి నాయుడు కుటుంబానికి మనోధైర్యం కలిగేలా ప్రతి ఒక్కరూ కోరుకోవాలని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. రామ్మూర్తి నాయుడి సేవలను రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.



# రామ్మూర్తి నాయుడి మృతికి ప్రభుత్వ విప్ కాలవ సంతాపం

అనంతపురం (చైతన్యరథం): సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆదివారం అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి అధ్యక్షతన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని నాయకులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఏపీ రాష్ట్ర కార్యదర్శి టీ ఆదినారాయణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోద్దీన్, ఏపీ రాష్ట్ర గాండ్ల సాధికార చైర్మన్ గాండ్ల విశాలాక్షి, సంగా తేజస్విని, టీడీపీ పార్లమెంటు కమిటీ సభ్యులు సరిపూటి రమణ, సుదర్శన నాయుడు, నారాయణస్వామి యాదవ్, కురబ నారాయణస్వామి తెలుగుయువత కమిటీ సభ్యులు సుధాకర్ యాదవ్, వై వెంకటరామయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి రామ్మూర్తినాయుడి సేవలు వెలకట్టలేనివి

## ◆ఘనంగా నివాళులర్పించిన పార్టీశ్రేణులు

విజయవాడ, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నారా రామ్మూర్తి నాయుడు చేసిన సేవలు వెలకట్టలేనివని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఆయన చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దిగ్భ్రాంతి

గుడివాడ, చైతన్యరథం: ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని అన్నారు. టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు.. దివంగత రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళు లర్పించారు. రామ్మూర్తి మరణం బాధాకరమని.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రామ్మూర్తి నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఆయన పార్టీకి చేసిన సేవలు వెల కట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు గుండిమెడ రాఘవేంద్రరావు, కంచర్ల సుధాకర్, పొలాసి ఉమయ్య, అడుసుమిల్లి శ్రీనివాస్, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చేకూరు జగన్మోహనరావు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



### రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నివాళి

రాజోలు, చైతన్యరథం: రాజోలు మార్కెట్ కూడలి వద్ద ఉన్న స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఇటీవల స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ నాయకులు నారా రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి రాజోలు నియోజకవర్గ శాసన సభ్యులు దేవ వరప్రసాద్ పూలమాలలు వేసి నివాళు లు అర్పించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గుండుబోగుల పెద్దకాపు, కేతా శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, పొలమూరి శ్యాంబాబు, మటపర్తి లక్ష్మి, చెల్లింగి జామవతి, కోటిపల్లి రత్నమాల, అడబాల సాయిబాబా, చెల్లింగి సత్యనారాయణ, కాండ్రేగుల సత్యనారాయణ, పిండి సత్యనారాయణ, బొక్క గోవిండ్, అడబాల చంటి, పోతురాజు కృష్ణ, గాలిదేవర వెంకన్నబాబు, సర్పంచ్ కడియం చంద్రరావు, యెనుముల శ్రీధర్, చెల్లింగి శ్రీనివాస్, పోతురాజు రాధాకృష్ణ, కదలి నారాయణ మూర్తి, మానుకొండ దుర్గాప్రసాద్, కొమ్మోజు హరీష్ మాస్టర్, కట్టా సూరిబాబు, వైదాని రాంబాబు, దేవళ్ళ బాలాజీ, ముత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### రామ్మూర్తినాయుడి మరణం బాధాకరం
### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నివాళి

కొత్తపేట, చైతన్యరథం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణం చాలా బాధాకంమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపాలెం కార్యాలయం వద్ద రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు బులితాత, ముత్యాల బాబ్జీ, బండారు సందీప్, చిక్కం హనుమంతరావు, బండారు రాజేష్, కడియం చిన్న రెడ్డి తాతాజీ, సురవారపు రామ్ పండు, మూసేంద్రరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



### విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో..

విజయవాడ చైతన్యరథం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి చింతిస్తూ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం టిడిపి నాయకులు నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ 1994-1999 మధ్య కాలంలో చంద్రగిరి శాసనసభ్యులుగా ఆ నియోజకవర్గ అభివృద్ధి కోసం నారా రామ్మూర్తి నాయుడు విశేషంగా కృషి చేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. .కాణిపాకం దేవస్థాన అభివృద్ధికి ఎనలేని కృషి చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. టిడిపి అభివృద్ధి కోసం ,పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం నిస్వార్థంగా రామ్మూర్తి నాయుడు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. టిడిపిలో కీలకనేతగా పార్టీని ప్రజలకు చేరువ చేసేందుకు రామ్మూర్తి నాయుడు చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, గంపలగూడెం మండల తెలుగు యువత అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎమ్.ఆర్.కె) , విజయవాడ 7వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పటమట సతీష్ చంద్ర, బిసి నాయకులు పామర్తి కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



### విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో..

విజయవాడ, చైతన్యరథం: సింగ్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు దివంగత రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ, రామ్మూర్తి నాయుడు చేసిన సేవలను స్మరించుకుంటు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాన్ వలి, భాష, బెజ్జం జయపాల్, వేల్పుల రాజేష్, చలమలశెట్టి శ్రీనివాస్, లబ్బా వైకుంఠం, బాబీ , రఘు, సింగ్ బ్రదర్, తదితరులు పాల్గొన్నారు.

### గన్నవరం టీడీపీ కార్యాలయంలో..

గన్నవరం, చైతన్యరథం: గన్నవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఆ పార్టీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీకి ఆయన చేసిన



సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, జూపల్లి సురేష్, మండవ లక్ష్మీ, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణ, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, యనమదల సతీష్, పలగాని బాలకృష్ణ, మండవ అన్వేష్, చీమలదండు రామకృష్ణ, అబుల్యాజ్ భాష, కంభంపాటి బాల నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### ప్రొద్దుటూరు టీడీపీ కార్యాలయంలో..

ప్రొద్దుటూరు, చైతన్యరథం: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తి నాయుడు మరణం పార్టీకి తీరని లోటని పార్టీ నాయకులు అన్నారు. స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ నివాళి

విజయవాడ, చైతన్యరథం: దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడు మృతికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) సంతాపం తెలిపారు. రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, పార్టీ నాయకులు యలమంచిలి శ్రీనివాసరావు, కరణం జగన్ మోహన్, బి.డి.ప్రసాద్, వెల్లంకి సుధాకర్, యలమంచిలి సారధి, ఎయ్. సుధాకర్ .మద్దినేని ప్రసాద్ (బాబాయ్ ) తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో..

నెల్లూరు, చైతన్యరథం: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మృతిపట్ల టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సంతాపం తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు కంటే సాయిబాబా, జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, కాకుపల్లి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అందరివాడు.. రామ్మూర్తి నాయుడు



### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ నివాళి

విజయవాడ, చైతన్యరథం: నారా రామ్మూర్తి నాయుడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికి చాలా సన్నిహితులని, ఎమ్మెల్యేగా ఎవరికి ఏ కష్టమొచ్చినా అందరివాడిలా ఆదుకునేవారని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ అన్నారు. విజయవాడ వెస్ట్ విద్యాధరపురంలోని తన కార్యాలయంలో డూండీ రాకేష్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎదుగుదలలో రామ్మూర్తినాయుడు కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు. ఆయన మృతి తెలుగుదేశం శ్రేణులకు తీరని లోటన్నారు. రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముదిగొండ శివాజి, పత్తి నాగేశ్వరరావు, బొద్దుపల్లి శీను, టీడీపీ వెస్ట్ ఆర్టీఎస్ కో ఆర్డినేటర్ స్రవంతి, ఆర్యవైశ్య నాయకులు తుమ్మలపెంట శ్రీనివాస్, వివికె నరసింహారావు, జాలాది వెంకటేశ్వరరావు, పొలిశెట్టి లక్ష్మీసత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అవనిగడ్డ కూటమి పార్టీ కార్యాలయంలో..

అవనిగడ్డ, చైతన్యరథం: స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్‌కి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసి, కబడ్డీ ఆటకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. 1994- 99లో చంద్రగిరి నియోజకవర్గ నుండి శాసనసభ్యునిగా ఎంపికై ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవ చేసిన వ్యక్తి రామ్మూర్తి నాయుడు అన్నారు. శాసన సభ్యునిగా పనిచేస్తున్న సమయంలో కాణిపాకం వినాయకుడు గుడి అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, పర్చూరి దుర్గాప్రసాద్, గుత్తికొండ ప్రసాద్, మండలి రామ్మోహనరావు,అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీను, దాసినేని శ్రీనివాసరావు, కూనపురెడ్డి చంద్రశేఖర్, గుంటూరు వినయ్, ఎలవర్తి చిన్న, కొట్టే విజయ్, కొండవీటి పాండురంగారావు, బోగాది బాలకృష్ణ, దాసినేని సాంబశివరావు, మొహమ్మద్ వైతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



### టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా నివాళి

జిల్లా పార్టీ కార్యాలయంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసి, కబడ్డీ ఆటకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. 1994లో చంద్రగిరి నియోజకవర్గ నుండి శాసనసభ్యునిగా ఎంపికై ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామర్తి కిషోర్ బాబు, యార్లగడ్డ రమేష్, చంద్ర కిషోర్, మల్లెల విజయ్ కుమార్, గుమ్మడి వెంకటేశ్వరరావు, సజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామమూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీశ్రేణులు



చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరి



నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజమహేంద్రవరం రూరల్ మండలం టీడీపీ నాయకులు

# ఆధ్యాత్మిక కేంద్రంగా నెల్లూరు స్వర్ణాలచెరువు తీరం

- దీపా వెంకట్ దంపతుల దాతృత్వం అభినందనీయం
- నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశంస
- స్వర్ణలింగేశ్వర స్వామి సేవలో ఎంపి



నెల్లూరు, చైతన్యరథం: స్వర్ణలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో గణేష్ ఘాట్ శోభాయమానంగా వెలుగొందుతుందని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆయన నెల్లూరు చెరువు సమీపంలోని స్వర్ణలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ స్వర్ణలింగేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ మహాకుంభాభిషేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. జీర్ణోద్ధరణ కార్యక్రమం ద్వారా స్వర్ణలింగేశ్వర స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరగా తీర్చిదిద్దిన దీపా వెంకట్ దంపతుల దాతృత్వాన్ని ఎంపి వేమిరెడ్డి కొనియాడారు. స్వర్ణలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధర కార్యక్రమంతో నెల్లూరు చెరువు పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయన్నారు. స్వర్ణాల చెరువు తీరాన ఆహ్లాదకర వాతావరణంలో వెలసి వున్న స్వర్ణలింగేశ్వరస్వామి ఆలయం భవిష్యత్తులో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లడంతో పాటు భక్తులకు మానసిక స్వాంతన ప్రసాదిస్తుందని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీపా వెంకట్ దంపతులతో పాటు నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు జనార్దన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సూచనల మేరకు పుల్లలచెరువు పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, టీడీపీ నాయకులు

# యాదవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- మైలవరం ఎమ్మెల్యే వసంత స్పష్టీకరణ
- యాదవుల వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే

మైలవరం, చైతన్యరథం: యాదవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని మామిడితోటలో ఆదివారం జరిగిన యాదవ సంఘం వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదవ సోదరులు అందరూ అన్యోన్యంగా, ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గత ఎన్నికల్లో తనకు సమీప ప్రత్యర్థిగా సోదరుడు సర్నాల తిరుపతిరావు యాదవ్‌ని అభ్యర్థిగా నిలబెట్టినా, తన అఖండ విజయం



కోసం తెలుగుదేశం పార్టీలోని యాదవ సోదరులంతా కట్టుబడి పని చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారేనని పేర్కొన్నారు. యాదవ సోదరులలో ఎంతోమంది తనకు ఆప్తమిత్రులు ఉన్నారని వారితో తనకు ఉన్న పరిచయాలను గుర్తు చేసుకున్నారు. అమెరికాలో వాషింగ్టన్ డీసీలో ప్రముఖ వ్యాపారస్తులు చావల శ్రీనివాసరావు కూడా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారేనని, ఆయన అంచెలంచెలుగా ఎదిగారని వివరించారు. ఈ సమావేశంలో యాదవ సోదరులందరినీ కలవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం శాసనసభ్యులు కృష్ణప్రసాద్‌ని యాదవ సోదరులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

# ఢిల్లీలో 'ఆప్'కు గట్టిదెబ్బ

◆మంత్రి కైలాష్ గెహ్లాట్ రాజీనామా



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కీలక తరుణంలో అధికార 'ఆమ్ ఆద్మీ పార్టీ'కి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ పార్టీకి ఆదివారం రాజీనామా చేశారు. తన మంత్రి పదవికి కూడా రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామాను ముఖ్యమంత్రి అతిషి ఆమోదించారు.

కేజ్రీవాల్‌కు గెహ్లాట్ రాజీనామా లేఖ

ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు గెహ్లాట్ రాజీనామా లేఖ రాశారు. అమలుకు నోచుకోలేని ఆప్ వాగ్దానాలు, ఇటీవల తలెత్తిన వివాదాలు వంటివి తన రాజీనామాకు కారణాలుగా అందులో ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను పార్టీ నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల వాగ్దానాల్లో ఒకటైన యమునా నది ప్రక్షాళన హామీని కూడా ఆయన ప్రస్తావించారు. యమునా నదిని స్వచ్ఛమైన జలాలుగా మారుస్తామని వాగ్దానం చేసి ఆ పని చేయలేకపోయిందని, బహుశా గతంలో ఎన్నడూ చూడనంత కాలుష్యంలో యమునా నది కూరుకుపోయిందని విమర్శించారు. కేజ్రీవాల్ అధికార బంగ్లా 'శీష్ మహల్' చుట్టూ వివాదం ముసురుకోవడాన్ని కూడా గెహ్లాట్ విమర్శించారు. శీష్ మహల్ వంటి ఆక్షేపణీయ, ఆందోళన కలిగించే చాలా వివాదాలు చుట్టుముట్టాయని, దీంతో ఆమ్ ఆద్మీ పార్టీని ఇప్పటికీ నమ్మవచ్చా అనే అనుమానాలు ప్రతి ఒక్కరిలోనూ నెలకొన్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఢిల్లీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మధ్య నిరంతర ఘర్షణలను కూడా గెహ్లాట్ తప్పుపట్టారు. దీనివల్ల రాజధాని ప్రగతి కుంటుపడిందన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటానికి బదులు, సొంత రాజకీయ ఎజెండా కోసం ఆప్ పోరాటం సాగిస్తోందనేది కాదనలేని వాస్తవమని, ఇది చాలా బాధాకరమని అన్నారు. ఇందువల్ల ఢిల్లీ ప్రజలకు కనీస సేవలు కూడా అందించలేకున్నారని విమర్శించారు. కేంద్రంతో పోరాటానికే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక సమయాన్ని కేటాయించుకుంటూ పోతే దేశరాజధాని నిజమైన ప్రగతి అసాధ్యమని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని, అందుకోసం తాను పనిచేస్తానని చెప్పారు. ఇందుకోసం ఆప్‌ను వీడటం తప్ప మనకు మరో మార్గం లేదని, ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆ లేఖలో గెహ్లాట్ తెలిపారు.

కైలాష్ గెహ్లాట్ రాజీనామాపై ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు కైలాష్ గెహ్లాట్ స్పందించారు. ఆప్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నిజాయితీ కోల్పోయిందని తాము ఏదైతే చెప్పామో అది కైలాష్ గెహ్లాట్ రాజీనామాతో మరింత స్పష్టమైందని అన్నారు. ఆప్ ఒక అబద్ధాలపుట్ట అని, అది ఇప్పుడు బయటపడిందని అన్నారు. రాజేంద్ర పాల్ గౌతమ్, రాజ్‌కుమార్ ఆనంద్, ఇప్పుడు కైలాష్ గెహ్లాట్ పార్టీ డొల్లతనాన్ని బయటపెట్టారని అన్నారు. యమునా నదీ ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం రూ.8,500 కోట్లు విడుదల చేసిందని, ఆ సొమ్ము ఏమైందని సచ్‌దేవ్ ప్రశ్నించారు. ఢిల్లీ వనరులను దుర్వినియోగం చేయడమే ఆప్ పని అని విమర్శించారు.



## ఎన్నికల ప్రచారంలో నవనీత్ కౌర్‌పై దాడి

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేత, మాజీ ఎంపీ నవనీత్ రాణాపై పలువురు వ్యక్తులు దాడికి తెగబడ్డారు. అమరావతిలో దరియాపూర్ సమీపంలోని ఖల్లార్ గ్రామంలో ఆదివారం ఈ దాడి ఘటన చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా నవనీత్ రాణా ప్రసంగిస్తున్న సమయంలో పలువురు వ్యక్తులు ఆమె ప్రసంగానికి అడ్డు పడే ప్రయత్నం చేశారు. ఆమె అవేమీ పట్టించుకోకుండా.. తన ప్రసంగాన్ని పూర్తి చేశారు. అనంతరం సభ వేదికపై నుంచి ఆమె దిగుతున్న సమయంలో పలువురు వ్యక్తులు ఆమెతోపాటు వెంట ఉన్న పార్టీ మద్దతుదారులపై కుర్చీలు విసిరారు. దీంతో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తనపై దాడి చేసిన వారిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులను పట్టుకోకుంటే హిందూ సంఘాలు ఆందోళనకు దిగుతాయని ఆమె స్పష్టం చేశారు. ఈ దాడి ఘటన నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే రాజకీయ నాయకులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలనే డిమాండ్ సైతం సర్వత్రా వినిపిస్తోంది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును పోలీసులు చేపట్టారు. అందులో భాగంగా ఈ దాడి ఘటనలో నిందితులను గుర్తించేందుకు పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 స్థానాలున్నాయి. నవంబర్ 20వ తేదీన ఒకే విడతలో ఎన్నికల జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23వ తేదీన వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ, మహాయుతి కూటమిల మధ్య ప్రధాన పోరు నడుస్తోంది.



## హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

◆ భారత్ అరుదైన ఘనత సాధించింది:రాజ్‌నాథ్ సింగ్

భువనేశ్వర్: హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో ఈ క్షిపణిని ఆదివారం ఉదయం విజయవంతంగా పరీక్షించింది. ఇది 1500 కిలోమీటర్లకు మించిన వివిధ పే లోడ్లను సునాయాసంగా లక్ష్యానికి తీసుకెళ్లగలదు. ఈ విషయాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. దీర్ఘశేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడంతో భారత్ ఓ పెద్ద మైలురాయిని దాటిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంతో అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని సాధించిన అతి కొద్ది దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయ్యిందని వెల్లడించారు. ఈ మేరకు హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకు సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.

## త్వరలో అజ్మీర్ నుంచి జైపూర్ మీదుగా రాంచీకి 'అమృత్ భారత్'

జైపూర్: ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని వందే భారత్ తర్వాత కొత్తగా అమృత్ భారత్ రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాజస్థాన్‌లో తొలి అమృత్ భారత్ రైలును ప్రారంభించబోతున్నది. అజ్మీర్ నుంచి జైపూర్ మీదుగా రాంచీకి నడవనున్నది. సమాచారం మేరకు ఈ అమృత్ భారత్ రైలు ఈ ఏడాది చివరి నాటికి రాజస్థాన్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. వందే భారత్ తర్వాత రైల్వేశాఖ అమృత్ భారత్‌ని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. తొలి దశలో 26 రూట్లలో అమృత్ భారత్ రైళ్లను నడిపేందుకు ప్రణాళిక రూపొందించినట్లుగా రైల్వే బోర్డు అధికార వర్గాలు పేర్కొన్నాయి. రాజస్థాన్‌లో అమృత్ భారత్ రైలు నడపనుండడం ఇదే తొలిసారి. జోధ్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్, అజ్మీర్ నుంచి జైపూర్ మీదుగా రాంచీ మధ్య ఈ రైలును నడిపేందుకు రైల్వేశాఖ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం రైల్వే రూట్, షెడ్యూల్‌పై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ తర్వాత రైలును ప్రారంభించనున్నారు. అయితే, రైలును ప్రారంభించే తేదీ ఇప్పటికీ ఖరారు కాకపోయినప్పటికీ.. అమృత్ భారత్ రైలును ప్రధాని నరేంద్రమోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సన్నాహాలకు సంబంధించి రైల్వే బోర్డు జోనల్ రైల్వేలతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తోంది.

## టీవీకే బలోపేతానికి చర్యలు

◆ముమ్మరంగా 120 మంది జిల్లా కార్యదర్శుల ఎంపిక ప్రక్రియ



చెన్నై: ప్రముఖ సినీనటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) బలోపేతానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 120 మంది జిల్లా కార్యదర్శులను నియమించేందుకు ఆ పార్టీ అధిష్టానం చర్యలు ప్రారంభించింది. విల్లుపురం జిల్లా విక్రవాండిలో టీవీకే తొలి మహానాడు విజయవంతం కావడంతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో చేపడుతున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా బుస్సీ ఆనంద్‌ను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రకటించారు.

మరికొంతమంది రాష్ట్రస్థాయి నిర్వాహకులను కూడా మహానాడు ముందు నియమించారు. జిల్లాస్థాయిలో నిర్వాహకులను ఇప్పటివరకు నియమించలేదు. ఇదిలా ఉండగా, 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో టీవీకే తరఫున ఆయా నియోజకవర్గాల్లో గెలుపు అవకాశాలున్న వారి వివరాలను సేకరించేందుకు అధిష్ఠానం నిర్ణయించింది. విజయ్ పార్టీలో 60 శాతం మందికి పైగా ఆయన అభిమానులు సభ్యులుగా ఉన్నారు. పార్టీకి జిల్లా కార్యదర్శులు వెన్నెముకలాంటివారు కావడంతో డీఎంకే, అన్నాడీఎంకే తదితర పార్టీల్లోలాగే టీవీకేలో కూడా జిల్లా కార్యదర్శులను నియమించాలని విజయ్ భావిస్తున్నారు.

పార్టీ తరఫున 120 జిల్లా విభాగాలను రూపొందించనున్నారు. వీటికి తొలివిడతగా జిల్లా కార్యదర్శులను ఎంపిక చేస్తారు. ఇందుకోసం విజయ్ అభిమాన సంఘంగా ఉన్నప్పటి నుంచి ప్రతిఫలం ఆశించకుండా సమాజసేవలో పాల్గొంటున్నవారు, పార్టీ ప్రారంభించినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి కోసం కృషిచేస్తున్న వారి పేర్లను ఎంపిక చేసి త్వరలోనే వారిని ఇంటర్వ్యూ కూడా చేయనున్నట్లు తెలిసింది. డిసెంబరు మొదటి వారం నాటికి జిల్లా కార్యదర్శుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే అవకాశముందని టీవీకే నిర్వాహకులు తెలిపారు.

## శరద్‌పవార్ బ్యాగ్‌లను తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ బ్యాగులను, ఆయన ప్రయాణించిన హెలికాప్టర్‌ను ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం పూణె జిల్లాలోని బారామతి హెలిప్యాడ్ వద్ద తనిఖీ చేశారు. షోలాపూర్‌లో ఎన్నికల ర్యాలీకి హాజరయ్యేందుకు హెలికాప్టర్‌లో శరద్ పవార్ ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆ హెలికాప్టర్‌తోపాటు ఆయన బ్యాగులను ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

కాగా, తొలుత ప్రతిపక్ష నేతల బ్యాగులను ఎన్నికల అధికారులు చెక్ చేయడంపై ఎంవీఏ కూటమి నేతలు విమర్శించారు. తన బ్యాగులను తనిఖీ చేయడంపై ఉద్ధవ్ ఠాక్రే మండిపడ్డారు. ప్రధాని మోదీ, అమిత్ షా, సీఎం షిండే, డిప్యూటీ సీఎంలు ఫడ్నవీస్, అజిత్ పవార్ బ్యాగులను చెక్ చేయరా? అని ప్రశ్నించారు.

మరోవైపు సీఎం షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో పాటు కేంద్ర మంత్రి అమిత్ షా బ్యాగులను కూడా ఈసీ అధికారులు ఆ తర్వాత తనిఖీ చేశారు. శనివారం రాహుల్ గాంధీ బ్యాగులు, అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బ్యాగులను కూడా అధికారులు చెక్ చేశారు.

